GOVERNMENT OF ANDHRA PRADESH – DEPARTMENT OF AGRICULTURE
AGRICULTURAL TECHNOLOGY MANAGEMENT AGENCY (ఆత్మ) GUNTUR
Cell No: 95055 71099, Fax No: 0863-2234825, Email: pdatmaguntur@rocketmail.com

# Pamphlet on Guravaiah Gorru for sowing fertilizer and weedicide application by ATMA, Guntur District, Andhra Pradesh State

---

## వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ

## ఆత్మ (ATMA)

గుంటూరు జిల్లా

## విత్తనం, ఎరువు, కలుపు మందు వేసే గొర్రు

రైతు.... ఓ గొప్ప శాస్త్రవేత్త! రైతు మస్తిష్కం నుండి ఉద్భవించిన అనేక ఆలోచనలే [illegible]సాయంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది.

తమ ప్రాంతంలోని సమస్యలకు తామే పరిష్కారం కనుగొని ఇతర రైతులకు మార్గదర్శకులుగా వున్న రైతులే మన గుంటూరు రైతులు....! వరి తరువాత వేసే మినుము పల్లాకు తెగులుకు కనుమరుగయ్యింది. ఒకే పంట రైతుకు ఏ విధంగాను లాభసాటికాదు! ఈ సమస్యకు పరిష్కారమే వరి తరువాత పొలం తయారీ లేకుండ మొక్కజొన్న/జొన్న పండించడం...ఓ ప్రయోగం! ఆ ప్రయోగం విజయదుంధుభి మోగించి ఎందరో రైతుల జీవితాలలో వెలుగును నింపింది... కానీ... మరలా సమస్య.. కూలీల కొరత! ఒకేసారి వరి కోతలు అవుతాయి. ఒకేసారి మొక్కజొన్న / జొన్న విత్తటానికి, కలుపు మందులు వేయటానికి కూలీల కొరత! విత్తనంతో పాటుగా ఎరువు వేయడం కుదరదు! ఎలా? వరి మాగాణులలో మొక్కజొన్న విత్తేయంత్రం! అదే యంత్రం ఎరువును... కలుపు మందును కొడితే! కూలీల కొరత తీరుతుంది కదా! ఇదే ఆలోచన అందరి రైతులదీను!.. అయినా, ఓ రైతు తన అనుభవం నుండి తన సమస్యకు తానే ఓ పరిష్కారం కనుక్కొన్నారు! అదే విత్తనం, ఎరువును కలుపు మందును ఒకేసారి వేసే గొర్రు! దీన్ని కనుగొన్న ఆ రైతు శాస్త్రవేత్త శ్రీ తొండపి గురవయ్య గారు.

ఈ గొర్రు ఒక గంటలోనే ఒక ఎకరం విత్తగలదు, అంతేనా విత్తనంతో పాటుగా [illegible]వునూ వేయగలదు. విత్తనాల మధ్య కలుపు మందును కొట్టగలదు. ట్రాక్టరుతో నడిచే ఈ గొర్రు విత్తనాన్ని నిర్ణీత దూరంలో ఒకే లోతులో (1.5 సెం.మీ.) నాటి మట్టితో కప్పగలదు. పైరు ఆరోగ్యంగా పెరిగి ఆర్థిక దిగుబడికి దోహదపడుతుంది! ఈ గొర్రు బాలారిష్టాలనన్ని దాటి రైతులకు అందుబాటులో నున్నది.

ఈ పరికరాన్ని కనుగొన్నందుకు శ్రీ తొండెపి గురవయ్య గార్ని సాంసంగ్ వారు భారతదేశంలోనే రెండవ బహుమతిగా 3 లక్షల రూపాయలతో సత్కరించారు. అంతేనా! గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు మరియు నిట్, వరంగల్ వారు సన్మానించారు.

మరిన్ని వివరాలకు శ్రీ తొండపి గురవయ్య (సెల్ : 9989087931)ని లేక ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ, (సెల్ : 9505571099)ను సంప్రదించగలరు.



గురవయ్య గొర్రు



ప్రదర్శనా క్షేత్రంలో గురవయ్య గొర్రు

# వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ

## Agriculture Technology Management Agency

### ఆత్మ (A.T.M.A.)

**ఆత్మ... ఆత్మీయ ఆహ్వానం!**

**అధిక రాబడి... అందరి ఆశ!**
**అందుకు శ్రమే కాదు - నైపుణ్యం కావాలి!**
**అంతేకాదు - శాస్త్రీయత, వ్యూహరచన కూడా కావాలి!**
**అప్పుడు, ప్రతి రైతు జీవితం ... ఓ విజయగాధ అవుతుంది**
**అందుకు సహకరిస్తుంది... ఆత్మ!**

వ్యవసాయము





ఉద్యాన పంటలు



పశుపోషణ



చేపల పెంపకం



పట్టు పరిశ్రమ

**దేనిలోనైనా శిక్షణ కొరకు....**
**50 మంది కలిస్తే....**
**మీరు కోరుకొన్న శిక్షణ...**
**మీరు కోరుకొన్న చోట...**
**మీకు అందిస్తుంది ఆత్మ**


సంప్రదించండి :
**వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ**
గవర్నమెంట్ క్వార్టర్స్, నెం. ఎ 5,
కలెక్టరేట్ కాంపౌండ్ ఎదురు, గుంటూరు-522004.
సెల్ : 95055 71099



శ్రీమతి ఏ.యం.శ్రీలత
ప్రాజెక్ట్ డైరెక్టర్
వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ,
ఆత్మ, గుంటూరు జిల్లా

శ్రీ యస్. సురేష్ కుమార్, I.A.S.,
ఛైర్మన్ & జిల్లా కలెక్టర్
వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ,
ఆత్మ, గుంటూరు జిల్లా